
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 321 | శనివారం 4 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-















# మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి!

**దుష్టశక్తులు మళ్లీ రాకుండా.. ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి**

**ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తాం**

**డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 4):** మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి.. దుష్టశక్తులు మళ్లీ రాకుండా.. ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ - మిగతా2లో



## భారత క్రికెట్ కెప్టెన్‌తో సానా సతీష్ బేటి

**సూర్య కుమార్ యాదవ్ తో క్రికెట్ అభివృద్ధిపై చర్చలు**

**హైదరాబాదులో ప్రత్యేక సమావేశం**





**అంకుశం ప్రతినిధి అమరావతి అక్టోబర్ 4**

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ తో రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు సమావేశమయ్యారు హైదరాబాదులోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో సానా సతీష్ బాబు సూర్య కుమార్ యాదవ్ క్రికెట్ అభివృద్ధిపై చర్చించారు ఇటీవలనే జరిగిన ఆసియా కప్ టోర్నమెంట్లో భారత జట్టు విజయం సాధించడం పట్ల కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను ఇతర భారత జట్టు సభ్యులకురాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభినందించారు ప్రత్యేక విందు కార్యక్రమం హైదరాబాదులో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల పట్ల ఇరువురు చర్చించుకున్నారు ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ సూర్య కుమార్ యాదవ్ ఒక అద్భుతమైన ఆటగాడు భారత కీర్తిని క్రికెట్ రంగంలో పెంపొందిస్తున్న ఆటపై ఆయనకు ఉన్న అపారమైన అభిమానం ఆయన చూపే వినయం నేటి తరానికి స్ఫూర్తి అని సానా సతీష్ బాబు అన్నారు సూర్య కుమార్ యాదవ్ లాంటి క్రికెటర్లు క్రమశిక్షణ పట్టుదల అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కొద్ది మందికి మాత్రమే ఉంటుందని సానా సతీష్ బాబు అన్నారు అత్యంత సన్నిహితులు మిత్రులు కొంతమంది క్రికెట్ ముఖ్యులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ఆదుకుంది



- ఆటో డ్రైవర్లను గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డి విరిసింది..
- 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి** 'సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలం దరికీ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని - మిగతా3లో

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం



- వైసీపీకి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సవాల్
- దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించాం
- పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి

# నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే నేటికీ బీహారీల వలసలు

**ఇంటర్నెట్ డెస్క్:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలైన ఆర్జేడీ, జేడీయూ కాంగ్రెస్ బీజేపీ నేతలు హెూరాహెూరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇవాళ ప్రధాని నరేంద్రమోదీ బీహార్ రాజధాని పట్నాలో స్కిల్స్, ఎడ్యుకేషన్‌కు సంబంధించి రూ.62 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జేడీపైన, కాంగ్రెస్ పార్టీపైన ప్రధాని విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ ఆటవిక పాలన కారణంగా బీహారీ యువత వలసలు వెళ్లాల్సి వస్తోందని ప్రధాని విమర్శించారు. ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైందన్నారు. పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదని ఆరోపించారు. అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బడులకు బదులుగా పనులకు పంపారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీహార్ కోసం చేసిందేమీ లేదని ప్రధాని విమర్శించారు. ఓ కాంగ్రెస్ నాయకుడు ఎన్నికలు ఎక్కడ ఉంటే అక్కడ వాలిపోయి అసత్యాలు ప్రచారం చేస్తుంటాడని రాహుల్‌గాంధీని ఉద్దేశించి అన్నారు. నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు బీహార్‌ను ఎంతో అభివృద్ధి చేసిందని ప్రశంసించారు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ నాయకుడి అబద్ధపు ప్రచారాలను బీహారీలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది



యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనతో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు.

20 ఏళ్ల క్రితం బిహార్‌లో విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం వల్ల యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పు వల్ల బిహార్‌కు వలసలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. వాటిని అరికట్టాలంటే రాష్ట్రంలోనే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని.. అందుకు అనుగుణంగా నీతీశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తమ ప్రభుత్వం గత దశాబ్దంలో దేశంలో 5,000 ఐటీఐల ను ప్రారంభించిందని.. అవి పారిశ్రామిక విద్యకు ముఖ్యమైన కేంద్రంగా మాత్రమే కాకుండా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి వర్క్‌షాప్‌లుగా కూడా పనిచేస్తున్నాయన్నారు.

దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# 'మీరేం ఒంటరి కాదు..' విజయ్‌కు దన్నుగా ఢిల్లీ పెద్దలు!

కరూర్ తొక్కిసలాట ఘటనలో కుట్ర కోణం ఉందంటూ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కగళం మొదటి నుంచి ఆరోపిస్తోంది. అయితే మద్రాస్ హైకోర్టు మాత్రం కనీస ఆహారం, మంచి నీళ్ల సదుపాయం కల్పించలేని స్థితిలో ర్యాలీని ఎందుకు నిర్వహించారని, ఘటన తర్వాత అక్కడి నుంచి ఎందుకు పారిపోయారని.. ప్రశ్నలు గుప్పిస్తూనే ఆ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ తరుణంలో.. తమిళ రాజకీయాల్లో విజయ్ టీవీకే పార్టీ మనుగడపై అనిశ్చితి నెలకొంది. ఘటనకు విజయ్, టీవీకే పూర్తి బాధ్యత అంటూ అధికార డీఎంకే విమర్శలతో తిట్టిపోస్తోంది. ఇటు సోషల్ మీడియాలోనూ విజయ్‌కు వ్యతిరేక క్యాంపెయిన్ నడుపుతూ.. ఈ వేడి చల్లారకుండా చూసుకుంటోంది. అయితే ఈ అనిశ్చితినే తమకు ప్లస్‌గా మల్చుకునేందుకు ఇటు జాతీయ పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. తాజాగా బీజేపీకి చెందిన ఓ అగ్రనేత విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం ఒకవేళ అధికార డీఎంకే అన్యాయంగా గనుక లక్ష్యంగా చేసుకుంటే.. విజయ్ ఒంటరేం కాదని ఆ అగ్రనేత చెప్పినట్లు తెలుస్తోంది. డీఎంకే ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా ఓర్పు పాటించాలని.. ?వ్యూహాత్మకంగా ఎదురు దాడి చేయమని ఆ ఢిల్లీ పెద్ద, విజయ్‌కు సూచించినట్లు సమాచారం. మరోవైపు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదివరకే విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఘటనకు సంబంధించి వివరాలను ఆయన ఆరా తీశారు. తద్వారా పరోక్షంగా విజయ్‌కు సానుభూతి ప్రకటించడంతో పాటు అండగా నిలబడతామని ఈ రెండు జాతీయ పార్టీలు



సంకేతాలు అందించాయనేది స్పష్టమవుతోంది కరూర్ ఘటనలో డీఎంకే పార్టీనే మెయిన్ టార్గెట్ చేసుకుని బీజేపీ విమర్శలతో విరుచుకుపడుతోంది. ఈ విషయంలో ప్రతిపక్ష అన్నాడీఎంకే కంటే దూకుడు ధోరణి ప్రదర్శించడం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. ఇక ఘటన తర్వాత.. ఆగమేఘాల మీద, అదీ మునుపెన్నడూ లేని రీతిలో తమ ఎంపీలను బృందంగా తమిళనాడుకు పంపింది. ఈ బృందం కరూర్‌ను పరిశీలించి.. బాధితులతో, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడింది. టీవీకేతో పాటు డీఎంకే ప్రభుత్వం కూడా కరూర్ ఘటనకు బాధ్యత వహించాల్సిందేనని ఆ కమిటీ తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ర్యాలీకి అనుమతి ఇవ్వడం, సరైన భద్రత కల్పించకపోవడం లాంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. ఇటు కాంగ్రెస్.. డీఎంకేతో పొత్తులో కారణంగా తటస్థ వైఖరి అవలంభిస్తోంది. అందుకే ఘటనపై అధికార, టీవీకే పార్టీల్లో ఎవరినీ నిందించడం లేదు. కేవలం సానుభూతి ప్రకటన, నష్టపరిహారం అందజేత లాంటివి మాత్రమే చేసింది. దీంతో ద్రవిడ పార్టీల డామినేషన్‌ను తట్టుకుని ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నాలు చేస్తోందా? అనే అనుమానాలకు తావిస్తోంది. అయితే.. బీజేపీ, కాంగ్రెస్‌లు చేస్తున్న ఈ ప్రయత్నాలు విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్‌ను ఆకర్షించే ప్రయత్నంగానే కనిపిస్తోందని అక్కడి రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**సమీకరణం.. మారేనా?**

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఒంటరిగానే టీవీకే వెళ్తుందని.. సింహం సింహమేనని, సింగిల్‌గా పోటీకి వెళ్తుందని.. డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని, బీజేపీ సైద్ధాంతిక విరోధి అని.. తాను ఏ కూటమిలో భాగం కాదని, అయితే అధికార ఏర్పాటులో కలిసి వచ్చే పార్టీలకు భాగం ఇస్తానని విజయ్ ఇదివరకు ప్రకటించారు. అయితే కరూర్ ఘటన నేపథ్యంలో.. ఆ నిర్ణయం మారే అవకాశం లేకపోలేదు!. ఇప్పటికే విజయ్ తొక్కిసలాట ఘటనలో తనకు మద్దతు తెలిపిన జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ సంగతేమోగానీ.. బీజేపీఅన్నాడీఎంకే మాత్రం ఎలాగైనా విజయ్‌ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయొచ్చని, డీఎంకే వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని టీవీకే అధినేత కూడా అందుకు ఓకే చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే మాత్రం విజయ్‌ను నమ్ముకుని ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చిన చిన్న పార్టీలకు పెద్ద షాకే అని చెప్పొచ్చు.

# నవంబరు 23న.. భారత్‌కు నీరవ్‌మోదీ అప్పగింత?

**ఇంటర్నెట్ డెస్క్:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.వేల కోట్ల మేర మోసగించి యూకే పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ అప్పగింత వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైనట్లు సమాచారం. నవంబరు 23న నీరవ్‌ను భారత అధికారులకు అప్పగించే అవకాశాలున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అప్పగింత ప్రక్రియకు సంబంధించి భారత ప్రభుత్వం బ్రిటిష్ అధికారులకు తాజాగా హామీపత్రం అందజేసింది. నీరవ్‌ను భారత్‌కు తీసుకొచ్చాక కేవలం మోసం, మనీలాండరింగ్ కేసుల్లో మాత్రమే విచారిస్తామని, ఇతర ఏజెన్సీల కస్టడీకి ఇవ్వబోమని అందులో పేర్కొన్నట్లు సమాచారం. సీబీఐ, ఈడీ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, కస్టమ్స్, ఆదాయపు పన్ను విభాగం సంయుక్తంగా ఈ హామీ పత్రాన్ని అందజేసినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. అంతేగాక, భారత్‌కు అప్పగించిన తర్వాత నీరవ్ మోదీని ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైల్లో ఉంచనున్నట్లు అందులో పేర్కొన్నారట. అతడికి హై ప్రొఫైల్ ఖైదీలకు అందించే సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించినట్లు సమాచారం. తన అప్పగింత ప్రక్రియను సవాల్ చేస్తూ ఇటీవల నీరవ్ మోదీ మరోసారి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనను భారత్‌కు అప్పగిస్తే దేశంలోని బహుళ విచారణ సంస్థలు దర్యాప్తు పేరుతో చిత్రహింసలకు గురిచేస్తాయని అతడు తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ కేసు మొత్తాన్ని తిరిగి ప్రారంభించాలని అభ్యర్థించాడు. ఈ పిటిషన్‌ను లండన్ కోర్టు అంగీకరించింది. ఈ క్రమంలోనే భారత దర్యాప్తు సంస్థలు హామీ పత్రాన్ని సమర్పించాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నవంబరు 23న తదుపరి విచారణ సమయంలో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తప్పుడు ఎల్‌వోయూలతో పీఎన్‌బీని నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018 జనవరిలో వెలుగుచూసింది. దీంతో ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ దర్యాప్తు ప్రారంభించాయి. అయితే, అప్పటికే అతడు దేశం విడిచి పారిపోయాడు. ఈడీ అతడిని పరారైన ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని 2018 డిసెంబరులో బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అతడిని భారత్‌కు అప్పగించడానికి 2021లో అప్పటి బ్రిటన్ హెూం మంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ అతడు లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నప్పటికీ కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం దరఖాస్తు చేసినా అన్నిసార్లు భంగపాటుకు గురయ్యాడు.



## మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి!

-మొదటిపేజీ తరువాయి

సీఎం పవన్ కళ్యాణ్, మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లతో కలసి సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉండవల్లి లోటస్ పాయింట్ నుంచి విజయవాడ సింగ్ నగర్ వరకు వారందరూ వేర్వేరుగా ఆటోలో ప్రయాణించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. డబ్బులు ఖాతాలో పడ్డాయో లేవో చూసుకోవాలని డ్రైవర్లను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు. డబ్బులు పడ్డాయంటూ తమ సెల్ ఫోన్లల్లో వచ్చిన బ్యాంక్ మెసేజీలను చూపించిన లబ్దిదారులు. ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఆటో డ్రైవర్ల కోసం ఒక యాప్ తయారు చేసి బుకింగ్ లు వచ్చేలా చేస్తాం. ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల భవిష్యత్తు కోసం పనిచేస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఇవాళ ఆటో డ్రైవర్లు, మాక్సీ క్యాబ్, క్యాబ్ డ్రైవర్లకు పండుగ. గతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డబ్బులన్నీ రిపేర్లకే సరిపోయేవి... జరిమానాలు కూడా వేసి వేధించారు. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశాం. ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా రిపోర్టు చేస్తే అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. గత పాలకులు అస్సలు పట్టించుకోకపోవటంతో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. క్రమశిక్షణగా ఉండి, ప్రజలకు సౌకర్యం కల్పించండి. తద్వారా పర్యాటక రంగం అభివద్ధి చెందుతుందని సీఎం వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వం ఆదుకుంది

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటూ ఎల్లప్పుడూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో ఆటో డ్రైవర్లను కలిసినప్పుడు గ్రీన్ టాక్స్ తో పడుతున్న ఇబ్బందులు నా దష్టికి తీసుకువచ్చారు. రహదారుల నిర్వహణ చేయకపోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నది చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర లోపే ఆ సమస్యలకు పరిష్కారం చూపాం. గత ప్రభుత్వం వాహన మిత్ర పేరిట రూ. 10 వేలు ఇచ్చింది. ఇచ్చిన రూ. 10 వేలు రోడ్ల మీద గుంతలు పూడ్చకపోవడం వల్ల ఆటోలకు మరమ్మత్తులు చేయించుకోవడానికి కూడా చాలేవి కాదు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మత్తులు చేశాం. అవసరం ఉన్న చోట కొత్త రోడ్లు నిర్మించాం. కార్యక్రమంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం

నంద్యాల, అక్టోబర్ 4: బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమే సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు మంత్రి. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం %-% అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## అరణి శ్రీనివాస్‌కు తప్పని పాత వాసనలు

**తిరుపతి :** తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం.

# ఆటో డ్రైవర్ల సేవలో కూటమి తరపున పాల్గొన్న లీలాకృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ళ

- అన్ని వర్గాలకు న్యాయం కూటమితోనే సాధ్యం
- ఇచ్చిన మాట కోసం స్త్రీ శక్తి అమలు చేస్తున్నాం
- ఆటో డ్రైవర్లు పెద్ద మనస్సుతో ప్రభుత్వానికి సహకరించాలి





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 04:** అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ అన్నారు. మండపేట శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఆటో డ్రైవర్ ల సేవలో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభ కు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత సమావేశంలో మున్సిపల్ కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తేశారు. కూటమి ప్రభుత్వ గొప్పదనాన్ని కొనియాడటంతో పాటు గత ప్రభుత్వ వైఫల్యాలను నిశితంగా విమర్శించారు. దీంతో సభకు హాజరైన వారంతా ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రెండేళ్ల అనంతరం రిటైర్మెంట్ తర్వాత కూటమి కొలువులో ఏదో ఒక పదవి గ్యారంటీ అంటూ చమత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ఆటో డ్రైవర్ లకు కాస్త ఇబ్బంది కలిగించే విషయమే అయినప్పటికీ వారు పెద్ద మనస్సుతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. అయితే ఆటో డ్రైవర్ లు ఒక్కరూ బాధ పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని అమలు చేసి 15000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. లక్షల కోట్లు అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని కూటమి కి అప్పగించినా దానిని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఆనాడు దివంగత ఎన్టీఆర్ 35 రూపాయలతో దేశంలో మొట్టమొదటి సారిగా పింఛను పథకం ప్రవేశపెడితే నేడు దానిని 4 వేలకు తీసుకువెళ్ళి అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుదన్నారు. దివ్యాంగులకు 6 వేలు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి 10 నుండి 15 వేలు ఇచ్చి దివ్యాంగుల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయాడన్నారు. మండపేట నియోజకవర్గంలో ఏడాది కి 192 కోట్లు పింఛన్లు నిమిత్తం ఖర్చుపెట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా అమరావతిని తిరిగి పటాలకు ఎక్కించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు పై నమ్మకంతో దేశ విదేశాలనుండి ఎన్నో కంపెనీలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెడుతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రెట్టింపు నిధులు మంజూరు చేసి మన రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. కొన్ని మంచి పనులు చేసేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని, వాటిని మంచి మనస్సుతో అర్థం చేసుకోవాలని ఆటో సోదరులకు విజ్ఞప్తి చేశారు. మండపేట వాణిజ్య పన్నుల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీలను గణనీయంగా తగ్గించిందని, వాటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా తగ్గించిన రేట్ల ప్రకారం అమ్మకాలు సాగించకపోతే 1915 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సంబంధిత వ్యాపారి పై పిర్యాదు చేయాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ శ్రీదేవి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తం గా ఆటో సోదరులకు 438 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ రికార్డులను కలిగి ఉండటంతో పాటు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలనీ సూచించారు. ప్రయాణీకుల ఆటోలను గూడ్స్ ఆటోలుగా మార్చవద్దని సూచించారు. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి పనులు. చేయవద్దన్నారు. బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలతో ఆటలాడవద్దు







- ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- రాప్తాడు నియోజకవర్గంలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
- స్వయంగా ఆటో ఎక్కిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రకాష్ రెడ్డికి హెచ్చరిక

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 4:** ఆటో డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక సంవత్సరానికి 15వేల ఆర్థిక సాయం అందిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళ్యాణదుర్గం రోడ్డులోని జొన్నా ఐరన్ మార్ట్ వద్ద నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా ఆటోలో ఎక్కి కొద్ది దూరం ఆటో నడిపి డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రయాణం చేశారు. వందలాది ఆటోలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని జేఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతపురం జిల్లా మరియు రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 1752 మందికి 2కోట్ల 63 లక్షల రూపాయల మెగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాల్లోకి నెట్టారన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు కేవలం 10వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని.. అది కూడా తమ పార్టీకి చెందిన వారికి మాత్రమే పథకాన్ని వర్తించేలా చూశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకాన్ని అందిస్తున్నారని 463 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. అదే సమయంలో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు చాలా కష్టపడతారని.. అయితే వారికి లైసెన్స్ లేకపోవడం వల్ల చాలా నష్టాలు జరుగుతాయన్నారు. ఇప్పుడు ఈ పథకం కూడా లైసెన్స్ లేకుంటే వర్తించదన్నారు. అంతే కాకుండా పోలీసులు ఎప్పుడైనా పట్టుకున్నప్పుడు జరిమాణాలు కూడా విధిస్తారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకొని నిబంధనలను పాటిస్తూ ఆటో నడపాలన్నారు. మీరు ఆటోలు నడిపే సమయంలో కొన్ని కుటుంబాలు మీ చేతుల్లో ఉంటాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. మీరు చేసే చిన్న పొరపాటు కూడా చాలా పెద్ద నష్టాన్ని ఇస్తుందన్నారు. అందుకే ఒక అమ్మగా, అక్కగా మీరు బాగుండాలన్న ఉద్దేశంతో ఈ సూచన చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందని దీనిపై ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులతో పదివేల రూపాయలు తీసుకుంటున్నామన్న వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. మరోసారి తప్పుడు మాటలు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. చేతనైతే నిరూపించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చే కుటుంబం కానీ.. తీసుకునే కుటుంబం కాదని ఆమె స్పష్టం చేశారు.....

# ఆటో నడిపిన సానా సతీష్ బాబు

- కాకినాడ జిల్లాలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుమంత్రి నారాయణతో చేతులు మీదుగా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభం







**అంకుశం ప్రతినిధి అమరావతి అక్టోబర్ 4:** చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరొక హామీని నెరవేర్చిందని ఆటో డ్రైవర్ల బాధలను గమనించిన ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో నూతన పథకాన్ని ప్రారంభించడం పేద ప్రజలు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనం అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు కాకినాడలోని ఏలేశ్వరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో కలిసి సానా సతీష్ బాబు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ సగిలి షాన్ మోహన్ పత్తిపాడు ఎమ్మెల్యే శ్రీమతి సత్యప్రభ ఎమ్మెల్సీ రాజశేఖర్ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముందు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇతర ప్రజాప్రతినిధులు జ్యోతి ప్రయోజనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందని అన్నారు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఈ పథకం ద్వారా కాకినాడ జిల్లాలోని 14,400 మంది లబ్ధిదారులు ఉన్నారని 21 62 లక్షల రూపాయలు నిధులను ప్రభుత్వం కేటాయించిందని సానా సతీష్ బాబు అన్నారు అర్హులైన ప్రతి ఆటో డ్రైవరు బ్యాంక్ ఖాతాలో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆర్థిక భరోసా ఇచ్చే ఈ కార్యక్రమం సీఎం చంద్రబాబు అదేవిధంగా మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఆటో డ్రైవర్లు బాధలను గమనించి ఈ పథకాన్ని ఆ రోజుల్లోనే ప్రకటించడం జరిగిందని అది ఈరోజు అమలవుతున్నదని సన్నాసి బాబు అన్నారు ఆటో డ్రైవర్ల అన్నదమ్ముల సేవలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నదని భవిష్యత్తులో ఆటో సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటామని తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని సానా సతీష్ బాబు అన్నారు అనంతరం స్వయంగా సానా సతీష్ బాబు ఆటో నడిపి ఆటో డ్రైవర్లతో వారి బాధలను వింటూ సరదాగా ప్రయాణం చేశారు సానా సతీష్ బాబు నో రాజ్యసభ సభ్యులు ఆటో డ్రైవర్లు ప్రత్యేకంగా అభినందించారు తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడి రాజ్యసభ సభ్యులు తమ బాధలు విన్నందుకు ఆటో యూనియన్ నాయకులు అభినందించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## అనపర్తిలో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 04:** అనపర్తి కోర్టు దగ్గర నుండి అనపర్తి జడ్పీ బాయ్స్ హైస్కూల్ వరకు నల్లమిల్లి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు కృతజ్ఞత ర్యాలీ అనపర్తినియోజకవర్గం అనపర్తిలో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభించి అనపర్తి కోర్టు దగ్గర నుండి అనపర్తి జడ్పీ బాయ్స్ హైస్కూల్ వరకు ఆటో నడిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సిక్సర్ల వర్షం కురిపిస్తుంది

- మీ నుంచి ఆశించేది మీ మద్దతు, అభినందనలు మాత్రమే
- ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం సందర్భంగా పరిటాల శ్రీరామ్
- ధర్మవరంలో మూడు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమం





**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 4:** ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి పుట్టిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఈ పథకం ప్రారంభం ఘనంగా జరిగింది. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుంచి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్, శేఖర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రవాణాశాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో 1130 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ. 1.69కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారి కష్టాలు చూసి సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. అలాగే ఇప్పుడు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టాన్ని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ స్వయంగా చూశారన్నారు. అందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు. ఎన్నికల నామినేషన్ సమయంలో మంత్రి సత్య కుమార్ ఊరేగింపుకు భారీ జన స్పందన వచ్చిందని.. అయితే ఆ జనం మధ్యన ఇరుక్కుపోయి నామినేషన్ కు సమయం ముగిసి పోయే పరిస్థితి వచ్చిందన్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో ఒక ఆటో డ్రైవర్ రావడంతో ఆటోలో వెళ్లి నామినేషన్ వేశారన్నారు. రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి సంఘటన జరిగి ఉండదని.. ఆ రోజు ఆటో డ్రైవర్ చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ విధంగా మంత్రి సత్య కుమార్ తో పాటు మాకు ఆటో డ్రైవర్లతో ఎంతో అభినావ సంబంధం ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా చేయూతనందించాలన్న ఉద్దేశంతోనే పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా ఎంతో కొంత వారికి ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పథకాల రూపంలో సిక్సర్ల మీద సిక్సర్లు కొడుతోందని.. అయితే ఎవరికైనా కావాల్సింది ప్రజల నుంచి అభినందనలు సహకారం అని అన్నారు. తమ ప్రభుత్వం కూడా ప్రజల నుంచి సహకారం మాత్రమే కోరుతోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. మీ సహకారంతో మరింత ముందుకు వెళ్లే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. ఈరోజు ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం అన్నది చాలా ఉపయోగపడుతుందన్నారు. దీనిపై డ్రైవర్లు కూడా సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు...

## జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తిని ఎమ్మెల్యే తో పాటు మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఇరిగేషన్ బోర్డ్ డైరెక్టర్ గౌరీ శ్రీనివాసరావు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 04:** రాజమహేంద్రవరం లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తిని వారి కార్యాలయం లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ కర్రి సత్యగౌరీ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ బేరా వేణమ్మ శ్రీనివాస్, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన నందవరం దసరా వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 4:** దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి. ఈ సందర్భంగా చేనేత ఆరాధ్య దైవం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిపారు. ఈ వేడుకలు ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిగాయని ధర్మవరం చేనేత ప్రముఖులు దాశెట్టి నారాయణ స్వామి, దాశెట్టి నాగరాజు, సంయుక్తంగా తెలిపారు.అమ్మవారికి ప్రతి నిత్యం ప్రత్యేక అలంకరణ తో అర్చనలు, పూజలు నిర్వహిస్తున్నారు. చేనేతల కొంగు బంగారం నందవరం చౌడేశ్వరి దేవి అని భక్తి శ్రద్దలతో కొలుస్తారు.

# "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభం..

**- : ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయల లబ్ధి**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్లి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 04 :** మరో హామీని నెరవేరుస్తూ.."ఆటోడ్రైవర్ల సేవలో.." పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ప్రారంభం సందర్భంగా శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రం దగ్గరలో చెరువు వద్దనున్న ముసలమ్మ కట్ట నుంచి ఆటోల ర్యాలీని పచ్చజెండా ఊపి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తదితరులు ప్రారంభించారు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి సచివాలయం వరకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు ప్రయాణం చేశారు.లిఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఎంపీపీ సునీత, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిస్టిక్ మిషన్ వాత్సల్య %డ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల, సచివాలయం - 1 వద్ద నిర్వహించిన "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

- లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గాలలో కూడా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ చంద్రబాబు నాయకత్వంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందని మరోక హామీని అమలు చేయడం జరిగిందని బండారు శ్రావణి అన్నారు తదనంతరం జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలకు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు ఆటో డ్రైవర్లతో గ్రూప్ ఫోటో దిగారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్







**- 22 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం**

**- ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లో దేవాలయాల్లో వీరి టార్గెట్**

**- అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 4:** అంతర్రాష్ట్ర ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు దేవాలయాలే టార్గెట్గా విచ్చలవిడిగా దొంగతనాలకు పాల్పడుతున్న ఒక ముఠాను అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పర్యవేక్షణలో అరెస్టు చేసి పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడంతో జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు శభాష్ అనంత పోలీస్ అంటున్నారు. దేవాలయాలను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి రూ.22 లక్షల విలువ చేసే 12.350 కేజీ ల వెండి, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 కేజీ ల ఇత్తడి గంటలు మరియు 5 కేజీ ల రాగి బిందె స్వాదీనం.. చేసుకున్నామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు అనంతపురం జిల్లాలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ఈ ముఠాను పట్టుకుని మొత్తం 20 కేసులను ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్ %డ% యు.పి.ఎస్ పోలీసులు చాకచక్కగా పట్టుకున్నారని అన్నారులి ముగ్గురు నిందితులు పాత నేరస్తులు.... అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం జిల్లా, హిరియూరు, అబ్బినహాల్, చెళ్లికేర టౌన్ లలో జరిగిన దొంగతనాల కేసులలో వీరు నిందితులు. అని జిల్లా ఎస్పీ జగదీష్ వివరించారులి వ్యసనాలు, జల్సాలకు అలవాటుపడి వాటిని తీర్చుకునేందుకు దొంగలుగా మారిన వైనం మారి పెద్ద ఎత్తున దేవాలయాల్ని టార్గెట్ చేస్తూ దొంగతనాలకు ఈ మూట పాల్పడిందని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

**అరెస్టు చేసిన అంతర్రాష్ట్ర నిందితుల వివరాలు:**

వి.మర్రిస్వామి ఏ సంగీత, వయస్సు 45 సం.లు, మాకోడికి గ్రామము, శెట్టూరు మండలం వి. రాజు, వయస్సు 37 సం.లు, మాకోడికి గ్రామం, శెట్టూరు మండలంముచ్చర్లపల్లి శ్రీనివాసులు, వయస్సు 49 సం.లు, శెట్టూరు మండల కేంద్రం నేపథ్యం: ముగ్గురు నిందితులు మంచి స్నేహితులు. పేకాట, తాగుడు, తదితర దుర్వసనాలకు బానిసలు అయి బాగా అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. దేవాలయాలు మరియు ఊళ్లకు దూరంగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసి తద్వారా డబ్బులు సులువుగా సంపాదించాలని వ్యూహరచన చేసుకున్నారు. దేవాలయాలు మరియు ఇళ్లలో దొంగతనాలు: ఈ ముగ్గురూ ఒక ముఠాగా ఏర్పడి ఊళ్ళ యందు జన సంచారం లేని ప్రదేశాలలో ఉన్న ఇళ్లను, మరియు ఊరి చివరన ఉన్న దేవాలయాలను టార్గెట్ చేసుకున్నారు. దేవాలయాలు, ఇళ్లకు వేసిన తాళాలు పగులకొట్టి విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను, మరియు ఇత్తడి, రాగి వస్తువులను దొంగతనాలు చేశారుఈ ముఠా పాల్పడిన చోరీల వివరాలు : శెట్టూరు మండలం పర్లచేడు తాటి మారెమ్మ దేవాలయం ) శెట్టూరు మండలము చింతర్లపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానము . కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబుకు పక్కా ఈ సమాచారం అందడంతో కళ్యాణదుర్గం రూరల్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈరోజు ఉదయం కుర్లపల్లి క్రాస్ వద్ద ఈ ముగ్గుర్ని అరెస్టు చేశారు. ఈ ముగ్గురు కూడా పాత నేరస్తులు. కర్నాటకలోని హిరియూర్ , అబ్బినహాళ్, చెళ్లికెర పోలీసు స్టేషన్లలో దొంగతనం కేసులు మరియు జిల్లాలోని శెట్టూరు, కళ్యాణదుర్గం రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇది వరకే లిక్కర్ మరియు గ్యాంబ్లింగ్ కేసులు ఉన్నాయి.కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో చాకచక్యంగా అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న కళ్యాణదుర్గం రూరల్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# అనంతలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభం

**- అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటోల ప్రదర్శన**

**- జిల్లాలో 9275మందికి రూ.13.91 కోట్ల లబ్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**





**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 04 :** ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సభా వేదిక వరకు ఈ ప్రదర్శన సాగింది. మార్గమధ్యలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 9275 మంది ఆటో రిక్షా, మాక్సీక్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ కుటుంబాలకు రూ.13.91 కోట్ల సాయం అందింది.

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం నగరం నుంచే ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు 15,000 రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 9275 మందికి, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1137 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రతియేటా అమలు చేయడం వలన రవాణా రంగం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం కొంత మందికి మాత్రమే 10వేలు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల ప్రారంభ సమయంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మొత్తం 67 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కృషి వలన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సంవత్సరకాలంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజల సొమ్ము ఆదాముతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం జిల్లాకే రెండు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, రవాణా శాఖ అధికారి సురేష్ నాయుడు, అడిషనల్ కమిషనర్ పావని, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు సింగవరం రవి, సుధాకర్ నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, పరమేశ్వర్, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీలో అభివృద్ధి పరుగులు

**- జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**

**- కడపలో 12 వేల మందికి లబ్ధి...**

**- ఆటో తోలిన మంత్రి సవిత**





**అంకుశం ప్రతినిధిపులివెందుల/కడప : అక్టోబర్ 4:** ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాయలసీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదేనని, పులివెందులకు నీరిచ్చింది కూడా తామేనని స్పష్టంచేశారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, దీన్ని తట్టుకోలేక వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చించడానికి సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. పులివెందులలో శనివారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. దీపం -2, తల్లికి వందనం, ఒకటో తారీఖునే పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. 15 నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. నూతన రేషన్ కార్డులు అందజేశామని, స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు అండగా నిలిచామన్నారు. త్వరలో పేదలకు ఇళ్లు పంపిణీ చేయనున్నామన్నారు.

**- ప్రత్యేక గ్రీవెన్స్ తో అందరికీ ఆర్థిక సాయం**

స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన 2,90,669 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున్న ఆర్థిక సాయాన్ని సీఎం చంద్రబాబు అందజేస్తున్నారన్నారు. ఇందుకోసం రూ.436 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఈ మొత్తాన్ని నేరుగా ఆటో డ్రైవర్ల ఖాతాలోనే జమ చేస్తున్నామన్నారు. కడప జిల్లాలో 12 వేల మందికి, పులివెందుల నియోజక వర్గంలో 1,296 మంది ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేని వారి కోసం ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ను రూపొందించామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కొరికీ ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా ఆర్థిక సాయం కల్పిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.


**ఆటో తోలిన మంత్రి సవిత**

అంతకుముందు పులివెందులలోని పూల అంగడ్లు సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయంలో వరకూ భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి సవిత, కలెక్టర్ శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ముందుండి నడిచారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ఆటో నడిపి, కూటమి నాయకులను, కార్యకర్తలను, ఆటో డ్రైవర్లను ఉత్సాహ పరిచారు. జై చంద్రబాబు అంటూ చేసిన నినాదాలతో పులివెందుల హెూరెత్తింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు మరో హామీ నిలబెట్టుకున్నారు

**- ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం.**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి- అక్టోబర్,4:** "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించి నెరవేర్చిన మరో హామీ అని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ " ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. తాను టీచర్, లెక్చరర్ గా పనిచేసి ఈ స్థాయి కి వచ్చానని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని, అదేవిధంగా మన నుండి మన పిల్లలకు కూడా క్రమశిక్షణ వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత ఎకనామిక్ ఎన్ పవర్మెంట్ కోసమని ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.15లు ఇస్తోందని అన్నారు. అలాగే మన పిల్లలు కూడా మంచిగా చదువుకునేందుకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి, పిల్లవానికి రూ.13 వేలు ప్రభుత్వం అందించడం జరుగుతోందని అన్నారు. రైతుల కోసం కూడా అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిని చేకూర్చడం జరుగుతోందని అన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా అందించడం జరుగుతోందని మన కుటుంబం సంతోషంగా ఉండటం కోసం, మన పిల్లలు బాగా చదువుకోవాలని అన్నారు. కనీసం ఇంటర్, డిగ్రీ వరకు చదివించుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు ఆటో నడపడానికి ఉదయాన్నే లేచి వెళతారని అలాగే తమ పిల్లలను బాగా చూసుకొని చదివించుకోవాలని మన కష్టానికి కచ్చితంగా ఫలితం లభించేలా ఉండాలని అన్నారు. పిల్లలు మంచిగా చదువుకుంటే అదే మనకు శ్రీరామ రక్ష అవుతుందని అన్నారు. ఆ ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి15 నెలలు కావచ్చిందని ప్రతి ఒక వర్గాన్ని కలుపుకుంటూ కుటుంబానికి మంచి చేస్తున్నామని ఒక కూటమి ప్రభుత్వమేనని, ఈరోజు గర్వంగా చెప్పుకోవడం జరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లను గుర్తించలేదని బాధపడే వారని, కానీ కూటమి ప్రభుత్వంలో వారిని గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఎంతో మంచి కార్యక్రమం " ఆటో డ్రైవర్ల సేవలో" ఎంతో మంచి కార్యక్రమమని అన్నారు. చారిత్రాత్మకమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్, ఊరు నేతలు ఆదినారాయణ, పత్తి చంద్రశేఖర్, ఇతర నేతలు అధికారులు, ఆటో డ్రైవర్లు ఆటో డ్రైవర్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.